# ములుగు ఏజెన్సీకి కేంద్రం ప్రగతిఫలాలు...!!

కేంద్రమంత్రిని కలిసిన రాష్ట మంత్రి సీతక్క,,,

నిర్భయ పథకంలో ములుగు ఎంపిక పట్ల హర్షం,,,

ఈపథకంలో మహిళలు,బాలికలకు భద్రత,,గౌరవం,రవాణా,,

కేంద్ర మహిళాశిశు సంక్షేమ శాఖ ద్వార నిధులు మంజూరి

రాష్ట మహిళాశిశు సంక్రేమ శాఖల మంత్రి సీతక్క వెల్లడి



07

DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం 16-03-2026

## దశాబ్దాల భూ వివాదానికి

# హైడ్రా చెక్

*అత్తాపూర్‌లో 2.34 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్*

రూ.250 కోట్ల భూమి స్వాధీనం

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజానానికం

పేద్ద తాళ్లకుంట బఫర్ జోన్ లో వెలసిన నిర్మాణాలు తొలగించాలి

కనుమరుగైన పార్క్ స్థలాలను పరిరక్షించాలి





02



# మరణంలోనూ 'కిరణం'.. ఆరుగురికి ప్రాణదానం

బ్రెయిన్ డెడ్ అయినా అవయవదాతగా అమరత్వం

పుట్టెడు శోకంలోనూ ధైర్య నిర్ణయం తీసుకున్న కుటుంబం

ఎలక్ట్రీషియన్ కిరణ్ ఉదారతకు వైద్యులు, గ్రామస్తుల ప్రశంసలు



08

# నల్లబంగారు క్షేత్రంలో నూతన శకం!!




సింగరేణి కొలువుల్లో 'స్థానిక' విప్లవం

సింగరేణి వారసులకే సింహభాగం

త్యాగధనులకు అగ్రతాంబూలం

అర్హతలే కొలమానం.. పరుగు పందెమే ప్రామాణం

1.6 కిలోమీటర్ల అగ్నిపరీక్షలో నెగ్గితేనే

ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్లదే బాధ్యత

కొత్త సర్క్యులర్ అమలులో నిఘా నేత్రం

09

# దశాబ్దాల భూ వివాదానికి హైడ్రా చెక్

- అత్తాపూర్‌లో 2.34 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్
- రూ.250 కోట్ల భూమి స్వాధీనం
- హార్షం వ్యక్తం చేస్తున్న ప్రజానానికం
- పేద్ద తాళ్లకుంట బఫర్ జోన్ లో వెలసిన నిర్మాణాలు తొలగించాలి
- కనుమరుగైన పార్క్ స్థలాలను పరిరక్షించాలి



**రాజేంద్రనగర్, మార్చి 15 డిడి 9 వార్త**

ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న భూ వివాదానికి ఎట్టకేలకు తెరపడింది. రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్ రాంబాగ్ ప్రాంతంలో ఉన్న సుమారు రూ.250 కోట్ల విలువైన 2.34 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు రక్షించారు.భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేశారు.

సర్వే నంబర్లు 354/1, 354/2, 354/3, 354/4లో ఉన్న ఈ భూమి విలువ సుమారు రూ.250 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ స్థలం చుట్టూ పలు దేవాలయాలు ఉండటంతో పాటు సమీపంలో సిక్కు మతానికి చెందిన సమాధి కూడా ఉంది. భూమిని దేవాలయాలకు కేటాయించాలని ఒక వర్గం,సిక్కు మతస్తులకు ఇవ్వాలని మరో వర్గం డిమాండ్ చేయడంతో చాలా కాలంగా వివాదం కొనసాగుతోంది.

ఈ నేపథ్యంలో సిక్కు మతస్తులు హైకోర్టును ఆశ్రయించారు. దింతో ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు హైకోర్టు మూడు నెలల గడువు ఇచ్చింది. ఇదిలా ఉండగా కొంతమంది భూమి చుట్టూ టిన్ షీట్లతో ప్రహరీ నిర్మించడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

విషయం తెలుసుకున్న హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్వయంగా ప్రాంతాన్ని పరిశీలించి రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం భూమి ప్రభుత్వానికి చెందినదని నిర్ధారించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.హైడ్రా

కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు టిన్ షీట్ల ప్రహరీని తొలగించి 2.34 ఎకరాల భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు.అయితే సిక్కు మతస్తులకు చెందిన సమాధి ఉన్న 366 గజాల స్థలాన్ని యథాతథంగా ఉంచారు.పోలీసుల భద్రత మధ్య ఈ చర్యలు చేపట్టడంతో అక్కడి వివాదానికి తాత్కాలికంగా తెరపడింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న సమస్యకు హైడ్రా పరిష్కారం చూపిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా రాజేంద్రనగర్ జోన్ డిసిపి శ్రీనివాస్, ఏసిపి టి. శ్రీనివాస్ నేతృత్వంలో ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**పేద్ద తాళ్లకుంట బఫర్ జోన్ లో వెలసిన నిర్మాణాలు తొలగించాలి**

పేద్ద తాళ్లకుంట చుట్టూ అక్రమంగా అడ్డదారిలో అనుమతులను పొంది నిర్మించిన అక్రమ నిర్మాణాలు తోలగించి ఈ కుంటను కూడా పరిరక్షించి పచ్చదనం వెల్లివిరిసేలా మొక్కలను నాటి పిల్లలు ఆడుకోవడానికి ఆట పరికరాలను అమర్చి కుంటను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణము కల్పించాలని స్థానిక ప్రజలు కమిషనర్ రంగనాథ్ విజ్ఞప్తి చేస్తున్నారు.

రాజేంద్రనగర్, అత్తాపూర్,సర్కిల్ల పరిధిలో ఉన్న పదుల కోద్ది పార్కులు కనుమరుగయ్యాయని వాటి పై కూడా ప్రేత్యేక దృష్టి సారించి పార్క్ స్థలాలను పరిరక్షించి అక్రమార్కుల భరతం పట్టాలని కూడా ప్రజలు కోరుతున్నారు.






# భవిష్యత్ తరాలకు పోశాలు జీవితం ఆదర్శనీయం...

- సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ

**గోవిందరావుపేట,మార్చి,15 (డి డి 9 వార్త)**

సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ అంబాల పోశాలు జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమని సీపీఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ అన్నారు. ఆదివారం అంబాల పోశాలు వర్ధంతి సభ సిపిఎం పార్టీ పసర గ్రామ కమిటీ కార్యదర్శి కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పోషాలు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఈ సభకు ముఖ్యఅతిథిగా సాంబశివ హాజరై మాట్లాడుతూ పోశాలు సిపిఎం పార్టీలో వ్యవసాయ కార్మికులు రైతుల కోసం ఎనలేని పోరాటాలు నిర్వహించారని అన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ఎంతోమంది కార్యకర్తలను తయారు చేసి ఎర్ర జెండా కోసం తన చివరి శ్వాస వరకు పోరాడారని అన్నారు. ఈరోజు దేశంలో ప్రభుత్వాలు పెట్టుబడుదారి భూస్వామ్య పక్షాన కొమ్ముకాస్తూ అమెరికా సామ్రాజ్యవాదుల అడుగుజాడల్లో నడుస్తున్నాయని అన్నారు. గ్యాస్ డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటాయని పెట్టుబడిదారులకు రాయితీలుస్తూ పేదలపై బారాలు వేస్తున్నారని మండిపడ్డారు.ఈ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే అంబాల పోషాలుకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిళ్ల చిట్టిబాబు, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గొంది దేవేంద్ర,సీనియర్ నాయకుడు కోళేపాక పోషాలు కుటుంబ సభ్యులు అంబాల మురళి ,బుజ్జిబాబు, పార్టీ మండల కమిటీ సభ్యులు గుండు రామస్వామి, సూర్యనారాయణ , లెనిన్, నాగేష్, కృష్ణారావు, రాజు రాజేశ్వరి ,కవిత,సువర్ణ, కృష్ణ సాంబయ్య, పురుషోత్తం రెడ్డి, ఆదిరెడ్డి,బుర్ర శీను, స్రవంతి, గొర్ల శ్రీను, సదానందం,ఐలయ్య, రమేష్,తదితరులు పాల్గొన్నారు.





# జనాభా గణన సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలి.

- **దేశ అభివృద్ధిలో జనాభా లెక్కలు కీలకపాత్ర పోషిస్తాయి.**
- **ప్రతి ఇంటిని సందర్శించి సరైన సమాచారం నమోదు చేయాలి.**
- **2027 జనాభా' లెక్కలలో భాగంగా 'పేజ్ 1 హౌస్ లిస్టింగ్ & హౌసింగ్ సెన్సెస్ ' శిక్షణ తరగతులను ప్రారంభించిన...జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**డీ డీ 9 వార్త, ములుగు :**

దేశ అభివృద్ధిలో, ప్రత్యేక ప్రణాళికలు రచించడంలో, ప్రభుత్వ పథకాలను రూపొందించడంలో జనాభా లెక్కలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని, 2027 జనాభా లెక్కలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ఆదివారం ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో '2027 జనాభా' లెక్కలలో భాగంగా 2026మే 11వ తేదీ నుండి 2026జూన్ 9వ తేదీ వరకు జరిగే 'పేజ్ 1 హౌస్ లిస్టింగ్ & హౌసింగ్ సెన్సెస్ ' నిర్వహణపై జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో జనాభా లెక్కలు అత్యంత కీలకపాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. ఖచ్చితమైన గణాంకాలు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడానికి తోడ్పడతాయన్నారు. జనాభా గణన ప్రాథమిక వనరు అని, హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సెస్ ప్రక్రియలో ఇంటి నిర్మాణం, నివాస పరిస్థితులు, కుటుంబ వివరాలు, మౌలిక సదుపాయాలు వంటి అంశాలను సమగ్రంగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో నిర్వహించబడే ఇళ్ల జాబితా మరియు గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని ఈ శిక్షణలో వివరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, నగరంలోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మొట్టమొదటిసారిగా జనాభా లెక్కల సేకరణ డిజిటల్ పద్ధతిలో జరిగే అవకాశం ఉన్నందున, శిక్షణలో అందిస్తున్న మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని, గ్రామాలలో సమాచార సేకరణను పారదర్శకంగా నిర్వహించాలని ఈ ప్రక్రియ ను సి ఎం ఎం ఎస్ పోర్టల్ పర్యవేక్షిస్తుందని సూచించారు. 2027 జనాభా లెక్కల సేకరణలో భాగంగా ఫేజ్ 1 లో జరిగే హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో ఎటువంటి తప్పులకు తావివ్వకూడదని, ఇళ్ల లెక్కింపు మ్యాపింగ్ చేస్తూ ప్రతి ఇంటికి నెంబర్ కేటాయించాలని, ఇళ్ల గుర్తింపులో స్పష్టత ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి సరైన సమాచారం నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి ఖచ్చితమైన గణాంకాలు అందుతాయని, వాటి ఆధారంగా అభివృద్ధి పథకాలు రూపొందించబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. సమాచార సేకరణలో భాగంగా హెచ్ ఎల్ వో మొబైల్ అప్లికేషన్ పై అధికారులకు సూపర్వైజర్లకు ఎన్యుమరేటర్లకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నెట్వర్క్ లేని ప్రాంతాలలో ప్రత్యేక టెక్నికల్ బృందాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల అధికారుల బాధ్యతలను వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ జిల్లా ఎన్నికల అధికారి, ఆర్డీవో వెంకటేష్, హైదరాబాద్ జన గణన శాఖ గణన అధికారులు హోబాలాల్, సరళ, డిఇఓ సిద్ధార్థ్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, అన్ని మండలాల తహసిల్దార్ లు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మంగలి బండ తండాకు గోదావరి జలాలు అందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ, మార్చి 15(డిడి 9 వార్త )**

రఘునాథపల్లి మండలం మంగలి బండ తండాకు బొమ్మకూరు రిజర్వాయర్ నుంచి కాలువ ద్వారా గోదావరి జలాలను తీసుకువచ్చిన సందర్భంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులతో కలిసి పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.20 లక్షలతో కాలువలో పూడికతీత, మరమ్మత్తులు చేపట్టి యాసంగి పంటకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. యాసంగి పంట పూర్తయ్యే వరకు నీటి సరఫరా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చెర్మన్ మారజోడు రాంబాబు కాంగ్రెస్ జనగామ జిల్లా ఉప అధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రవి కోళ్ల గౌడ్ ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు



# మంగపేట పోలీసుల కృషితో పోయిన మొబైల్ ఫోన్ యజమానికి అప్పగింత

**మంగపేట, మార్చి 15డీడీ 9 వార్త**

ములుగు జిల్లా మంగపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పోయిన మొబైల్ ఫోన్‌ను పోలీసులు గుర్తించి అసలు యజమానికి అప్పగించారు. శనిగకుంట గ్రామానికి చెందిన జిగట లావణ్య (నాగేశ్వరరావు కుమార్తె) గారి మొబైల్ ఫోన్ 29 నవంబర్ 2025న పోయినట్లు మంగపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న అనంతరం మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి ఆధ్వర్యంలో CEIR సిస్టమ్ ద్వారా మొబైల్ ఫోన్‌ను ట్రాక్ చేయడం ప్రారంభించారు. ఈ ప్రక్రియలో పోలీస్ స్టేషన్ స్థాయి CEIR ఆపరేటర్ ఎన్. సురేష్ (PC205) సహకారంతో పోయిన మొబైల్ ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. తరువాత 15 ఫిబ్రవరి 2026న మంగపేట పోలీస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆ మొబైల్ ఫోన్‌ను అసలు యజమాని జిగట లావణ్య కి అధికారికంగా అప్పగించారు. ఈ సందర్భంగా బాధితురాలు మంగపేట పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.




# ప్రజా పాలన–ప్రగతి 99 రోజుల ప్రణాళికలో వైద్య శిబిరం



**జనగామ మార్చి 15(డిడి 9 వార్త )**

రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి సబ్ సెంటర్ పరిధిలో ప్రజా పాలన-ప్రగతి నివేదిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, గ్రామ సిబ్బందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి సాధారణ ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. సీహెచ్ఓ ధరావత్ రామకిషన్ గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.






# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి....

**జనగామ మార్చి 15(డిడి 9వార్త )**

చిల్పూర్ మండలం వంగాల పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు అర్కాల రాంబాబు కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## పంచెకట్టు వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం..

మణుగూరు. మార్చి 15(డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లోని సురక్ష బస్టాండ్ ఏరియాలో ఆదివారం నాడు నిర్వహించిన వేమూరి రఘు – శైలజ దంపతుల కుమారుల పంచకట్టు కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. కుటుంబ సభ్యులను అభినందించి, వారి కుటుంబం సుఖశాంతులతో, ఐశ్వర్యంతో కొనసాగాలని ఎమ్మెల్యే పాయం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి,తమ్మిశెట్టి సాంబ, తూపూడి శ్రీను,స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## గిరిజనుల సమస్యలను ఐటి డిఏ పట్టించుక,వాలె,,!,!

- జవ్వాజి రామమ్మ పరమార్శించిన మడెపూర్ణిమ,,,
- ఎజెన్సీలో వెనుకబడినఆదివా సీలను ప్రజాప్రతినిధులు సూడాలె చూడాలె,,
- మంగపేటమండలంలో మడెపూర్ణిమ పర్యటన,,

ఏటూరునాగారం క్రైం డిడి 9 వార్త మార్చి15

గిరిజనుల సమస్యలను ఐటిడి ఏ పట్టించుకోవాలని డిమాండ్ చేశారు ములుగుజిల్లా కాంగ్రేసుపార్టి సీనియర్ నాయకురాలు మంగపేట మండలంలో పర్యటించారు నర్సాయిగూడెం జబ్బోని గూడెం బోరునర్సాపురం మల్లురు ,సిపు రుదుబ్బ గ్రామాలలో పర్యటించి గిరిజనులను కలుసుకున్నారు వారి సమస్యలతో సతమతమవు తున్నారు గిరిజనులకోసం నెలకొల్పిన ఐటిడి ఏ ఎందుకుపట్టించుకోవడం లేదని ప్రశ్నించారు వెనుకబడిన గిరినులు దరఖాస్తులు పెడితె అధికారులు వాటిని నెలల తరబడి పక్కన పడేస్తున్నారని దుయ్యబట్టారు జువాజీ రామ్మూర్తిని పరామర్శించి ధైర్యం నింపిన : మడే పూర్ణిమ బిక్షపతి దంపతులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం శ్రీరంగాపురం గ్రామంలో నివాసం ఉంటున్న జువాజీ రామ్మూర్తి ఇటీవల కాలికి గాయం కావడంతో ఇన్ఫెక్షన్ కారణంగా కాలును మోకాలు వరకు తొలగించడం జరిగింది దీనితో వారు వారి కుటుంబ సభ్యుల ను ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ మరియు ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి గారలు జువాజి రామ్మూర్తిని ఆదివారం నాడు పరామర్శించి వారికి వారి కుటుంబానికి ధైర్యాన్ని కల్పించారు రామ్మూర్తి గారి సతీమణి సొంత గ్రామమైన ములుగు జిల్లా మంగపేట మండలం నర్సాయిగూడెం మహిళ అందరితో కలిసి వచ్చిన పూర్ణిమ ఈ సందర్భంగా తాము ఎప్పుడు వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు వ్యవసాయం చేసుకుంటూ జీవన సాగిస్తున్న వీరి కుటుంబం అకస్మాత్తుగా జరిగిన ఈ పరిణామానికి చాలా బాధగా ఉందని కృత్రిమంగా కాలు ఏర్పాటు చేయడం విషయంలో ప్రభుత్వంతో ఆర్థిక సాయం అందించడంలో తాము కృషి చేస్తామని ఈ సందర్భంగా మడేపూర్ణిమ గారు తెలియజేశారు

# పెంజర్ల గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం

- పెంజర్ల గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం
- సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల జగన్గ్రా
- మ సేవకులకు సమున్నత గౌరవం
- క్షేత్రస్థాయి యోధులకు సన్మానం
- పెంజర్ల సర్పంచ్ ఎర్రొల్ల జగన్

కొత్తూరు 15 మార్చ్ (డి డి 9 వార్త ప్రతినిధి )



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, పెంజర్ల గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిని కొత్తూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధిలోనూ, పరిశుభ్రతలోనూ అహర్నిశలు శ్రమిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలను గుర్తించి ఈ గౌరవం అందించారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ.. గ్రామ బాగు కోసం, ప్రజల ఆరోగ్యం కోసం ప్రతిరోజూ కష్టపడే గ్రామ పంచాయతీ సిబ్బంది అసలైన క్షేత్రస్థాయి హీరోలని కొనియాడారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తమ సేవలను గుర్తించి సన్మానించినందుకు పంచాయతీ సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తూ, జగన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈసన్మానకార్యక్రమంలోపంచాయతీకార్యదర్శిగౌస్, ఉప సర్పంచ్ శాంతన్ రెడ్డి, వార్డు సభ్యులు భారతమ్మ, రమాదేవి, మై బుజ్జి, వేదాంత చారి, అర్బాస్, రాములు, మాధవి, శారద వీరితో పాటు గ్రామస్తులు మరియు ఇతర పంచాయతీ సిబ్బంది హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో పరిశుభ్రతను పాటించాలని, ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కొత్తూరు మండలం సర్పంచులు. సంఘం అధ్యక్షుడు ఎర్రోల జగన్ పిలుపునిచ్చారు.

# ప్రజా పాలనలో ప్రగతి బాట..

- గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలే సిద్ధాపూర్ గ్రామ వికాసానికి కొండంత అండ..!
- గ్రామ వికాసానికి పునాది వేస్తున్న సిబ్బందికి పాలకవర్గం సన్మానం:విస్లవత్ బాసు నాయక్
- శ్రమ మీది గౌరవం అందరిది కష్టానికి దక్కిన ఫలితం:ఎల్లారం శేఖర్ రెడ్డి

కొత్తూరు 15 మార్చ్ (ఢీ ఢీ 9 వార్త ప్రతినిధి )






గ్రామ పరిశుభ్రతే ధ్యేయంగా, ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులే నిజమైన 'ప్రగతి రథసారథులు' అని సిద్ధాపూర్ సర్పంచ్ విస్లవత్ బాసు నాయక్ కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా, సిద్ధాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం కార్మిక సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ సౌందర్యానికి, పారిశుధ్య నిర్వహణకు నిరంతరం శ్రమిస్తున్న సిబ్బంది సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల లక్ష్యాలను చేరుకోవడంలో వీరి పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. అనంతరం డిప్యూటీ సర్పంచ్ దొబ్బల యాదయ్య, గ్రామ సీనియర్ నాయకులు ఎల్లారం శేఖర్ రెడ్డి, రాసులు జంగయ్య మరియు పంచాయతీ కార్యదర్శితో కలిసి సిబ్బందిని శాలువాలతో సత్కరించి, పూలమాలలతో గౌరవించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మరియు గ్రామ నాయకులు పాల్గొని సిబ్బందిని ఉత్సాహపరిచారు. తమ కష్టాన్ని గుర్తించి గౌరవించినందుకు పంచాయతీ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రాజకీయాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం గ్రామస్తుల్లో మరియు క్షేత్రస్థాయి సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి రక్షణ కిట్లను పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు..

**మణుగూరు. మార్చి 15(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని సమితిసింగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం నాడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా.. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వైద్య ఆరోగ్య పరీక్షలను నిర్వహించి, అలాగే వారికి రక్షణ కిట్లను పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,వార్డు సభ్యులు..మాదాడి రాజేష్, కోల పిన్ని మానస, ఉకే కృష్ణవేణి, బిరుదురాజుల శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఏఎన్ఎం పుష్ప లత, ఆశా వర్కర్ శిరోమణి మరియు పంచాయతీ సిబ్బంది రామన్న, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



సెంట్రల్ లైటింగ్ విద్యుత్ దీపాలకు మరమ్మత్తులు చేయిస్తున్న సర్పంచ్ & ఉప సర్పంచులు.. సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారి అంబేద్కర్ సెంటర్ నుండి టెలిఫోన్ ఎక్స్చేంజ్ వరకు, అలాగే అంబేద్కర్ సెంటర్ నుండి జూనియర్ కళాశాల వరకు గల సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ రిపేరు కావడంతో.. రాత్రి వేళల వీధి దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది గ్రహించిన గ్రామ పంచాయతీ సర్పంచ్, మరియు ఉప సర్పంచ్ లు ఆదివారం నాడు తమ సిబ్బందిని వెంటపెట్టుకుని దగ్గరుండి మరీ మరమ్మత్తులు చేపట్టారు. దీంతో తమ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్న పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు సిబ్బంది కి ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, వార్డు సభ్యులు కోలపిన్ని మానస, సిబ్బంది పాల్గొన్నారు.








# ఢిల్లీకి ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు

**గోవిందరావుపేట, మార్చి 15(డి డి 9 వార్త )**

బీజేపీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఢిల్లీలో నిర్వహించనున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఉదయం ఢిల్లీకి బయలుదేరారు.మంత్రి, సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య పిలుపు మేరకు బయలుదేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా గోవిందరావుపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, వెంకటాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేష్ యాదవ్, తాడ్వాయి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోడి సతీష్, కన్నయ్యగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోటా నాగేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అరుణ్ లాల్ (ప్రాంజల్),తాడ్వాయి వర్కింగ్ ప్రెసిడెంట్ ముదురు కోళ్ల తిరుపతి, ఆత్మ డైరెక్టర్ మరి నరేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గొంది కిరణ్, మేకల రాజేష్ ఢిల్లీకి బయలుదేరినట్లు తెలిపారు. బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ తరఫున పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నట్లు వారు వెల్లడించారు.

# మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి – తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం

**వాజేడు మార్చి 15 (డీడీ9 వార్త):**

మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జజ్జరి దామోదర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలం లోని చింతూరు, గొల్లగూడెం గ్రామాలలో హైటెక్ కంపెనీ ఆధ్వర్యంలో సాగు చేసిన మొక్కజొన్న పంట పొలాలను రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వందలాది ఎకరాల్లో బాండు (హైటెక్ కంపెనీ) మొక్కజొన్న సాగు చేసినట్లు తెలిపారు. ఎకరానికి మూడు నుంచి నాలుగు టన్నుల దిగుబడి వస్తుందని చెప్పి మూడు రకాల మొక్కజొన్న విత్తనాలు రైతులకు ఇచ్చి సాగు చేయించారని, కానీ ఆచరణలో మాత్రం ఒకటి నుంచి రెండు టన్నుల మధ్యే దిగుబడి వచ్చినట్లు రైతులు తెలిపారు అన్నారు. దిగుబడి తగ్గిన విషయం బయటకు రాకుండా కంపెనీకి చెందిన ఆర్గనైజర్లు రైతులను నయానో భయానో మభ్యపెట్టారని ఆరోపించారు. మెట్టుపల్లి గోపాల్ అనే రైతు పది ఎకరాల్లో హైటెక్ కంపెనీ మొక్కజొన్న సాగు చేశారని, పంట చివరి దశలో కంకిలో గింజలు లేకపోవడంతో కంపెనీ ఆర్గనైజర్ దృష్టికి తీసుకెళ్లగా సరైన స్పందన లభించలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు.





పది ఎకరాల కౌలు భూమిలో మొక్కజొన్న సాగు చేసి పెట్టుబడులు లక్షల్లో పెట్టినా దిగుబడి రాక తీవ్ర నష్టపోయానని రైతు గోపాల్ వాపోయినట్లు చెప్పారు. వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే మండల వ్యాప్తంగా రైతులను ఐక్యం చేసి తీవ్ర స్థాయిలో పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు మెట్టుపల్లి గోపాల్, దన్నూరి రమేష్, అట్టం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎల్.ఓ.సి లు అందజేసిన ఎమ్మెల్యే పాయం..

**మణుగూరు. మార్చి 15 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్) లో ఆదివారం నాడు జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఏడు లక్షల రూపాయల విలువైన ఎల్.ఓ.సి (LOC) లు అందజేయడం జరిగింది.అశ్వాపురం మండలం లోని అమెర్ధ గ్రామపంచాయతీ కి చెందిన కాపుల సుజాత కు రూ.5 00 000 విలువైన ఎల్ ఓ సి ను అందజేశారు. అలాగే మణుగూరు మండలానికి చెందిన బొంబాయి కాలనీ వాసి కంచె శ్రీనివాస్ కు రూ.2 00 000 విలువైన ఎల్ ఓ సి ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..లబ్ధిదారులకు అవసరమైన వైద్య సేవలు పొందేందుకు ఈ LOC లు ఉపయోగపడతాయని అన్నారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని,ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.





# ఘనంగా జననేత మాజీ ఎంపీ నామా జన్మదిన వేడుకలు

- **పూజలు నిర్వహించిన నాయకులు**

**బోనకల్,మార్చి15,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలో ఖమ్మం జిల్లా మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు.స్థానిక సాయిబాబా,దుర్గాదేవి ఆలయంలో పూజ చేసి కేకు కట్ చేసి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం శాంతి నిలయంలో మానసిక వికలాంగులకు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈసందర్భంగా తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తన్నీరు రవి, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు,మాజీ జడ్పిటిసి బానోత్ కొండ,రైతు సమన్వయ సమితి సభ్యులు వేమూరి ప్రసాద్, కార్మిక శాఖ అధ్యక్షుడు బంధం నాగేశ్వరరావు,పారా ప్రసాద్,ఎస్సీ సెల్ మండల నాయకులు గద్దల వెంకటేశ్వర్లు,కాకాని శ్రీను,షేక్ నజీర్,కొనకంచి నాగరాజు,ఇటుకల శ్రీను,కాటేపల్లి శేఖర్, చిలకా నాగరాజు,రేగళ్ల వీరయ్య,కేతినేని సత్యనారాయణ,గొల్లమందల రాజారావు, గోవిందాపురం గ్రామ శాఖ అధ్యక్షులు ముత్తారపు వెంకటేశ్వర్లు,రమేష్,ప్రసాద్ పర్వతాలు కోటపర్తి రామారావు,బాలు,శ్రీను,జానీ చాంద్,పెంటు సాహెబ్

# తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

- **ఎస్ఐ సతీష్**

**చిట్యాల మార్చి 15(డిడి 9 వార్త)**

పాఠశాలల్లో ఒంటిపూట బడులు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రత పట్ల తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ సూచించారు. వేసవి ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నందున, పిల్లలు ఈత కోసం చెరువులు, కుంటలు వంటి నీటి వనరుల వద్దకు వెళ్లే ప్రమాదం ఉందని, ఈ పరిస్థితుల్లో తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై కచ్చితమైన నిఘా ఉంచాలని ఆయన కోరారు.అదేవిధంగా, మైనర్ పిల్లలకు ఎలాంటి పరిస్థితుల్లోనూ ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఒకవేళ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే, నిబంధనల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పిల్లల భద్రతను నిరంతరం పర్యవేక్షించడం, వారికి సరైన మార్గనిర్దేశం చేయడం తల్లిదండ్రుల ప్రధాన బాధ్యత అని ఎస్ఐ గుర్తుచేశారు. విద్యార్థులు, వారి ఆరోగ్యం, భద్రతకు సంబంధించి తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్ఐ సతీష్ విజ్ఞప్తి చేశారు








# శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...

**పాల్వంచ :మార్చి 15(డిడి9వార్త)**

పాల్వంచ పట్టణంలోని శ్రీనివాసగిరి కాలనీలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించిన శ్రీనివాస కళ్యాణం మహోత్సవం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి మెట్లు మార్గంలో విచ్చేసిన మంత్రి గారిని ఆలయ నిర్వాహకులు, అర్చకులు సంప్రదాయ బద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి గారు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వహించిన శ్రీనివాస కళ్యాణం మహోత్సవంలో పాల్గొని భక్తులతో కలిసి కార్యక్రమాన్ని భక్తి పరవశంతో వీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు మరియు ఆశీర్వాదాలను మంత్రి గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులు ఎంతో ఉత్సాహంగా ఈ మహోత్సవాన్ని వీక్షిస్తూ స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం మొత్తం భక్తి వాతావరణంలో ఎంతో వైభవంగా జరిగింది. మంత్రి గారు మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, భక్తి భావం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.








ఈ సందర్భంగా మంత్రి గారిని స్థానిక నాయకులు, ఆలయ నిర్వాహకులు శాలువాతో సత్కరించి తమ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# పద్మావతీ అసోసియేషన్ ఎన్నికల శంఖారావం!!

- **కాలనీ భవిష్యత్తు - మన ఓటు**
- **ప్రెసిడెంట్ నలుగురు, సెక్రటరీ ఐదుగురు అభ్యర్థులు నామినేషన్**
- **రసవత్తరంగా మారుతున్న కాలనీ పోటి**
- **మున్సిపల్ ఎన్నికల రీతిలో ప్రచార పర్వం**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 15 (డిడి9 వార్త):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 49వ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. కాలనీ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా జరగనున్న ఈ ఎన్నికల్లో వివిధ కీలక పదవుల కోసం అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. అధ్యక్షుడు పదవికి నాగండ్ల రవికుమార్, మిట్టపల్లి శంకర్, పిట్ట లక్ష్మీ నర్సయ్య, కాస సత్యనారాయణ పోటీ పడుతుండగా, ప్రధాన కార్యదర్శి స్థానం కోసం రాచర్ల శ్రీనివాస్, దాసరి రఘు, కొవ్వూరి వెంకట్రాజం, వి.తిరుపతి రావు, చీదురాల రాజి రెడ్డి బరిలో నిలిచారు. అలాగే కోశాధికారి పదవికి పెరటి రవీందర్ రెడ్డి, వేముల రమేష్ పోటీ చేస్తున్నారు. కాలనీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, మౌలిక వసతులు, భద్రత, ఇతర సామాజిక కార్యక్రమాల పట్ల చిత్తశుద్ధి కలిగిన సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని ఎన్నికల కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేస్తోంది. కాలనీలోని ఓటర్లందరూ ఐక్యతతో తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకుని ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని కోరుతున్నారు. పారదర్శకమైన పాలన ద్వారా పద్మావతి కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఈ ఎన్నికలు కీలకం కానున్నాయి.



# ములుగు ఎజెన్సీకి కేంద్రం ప్రగతిఫలాలు..!!







- **కేంద్రమంత్రిని కలిసినిరాష్ట మంత్రి సీతక్క,,,**
- **నిర్భయ పథకంలో ములుగు ఎంపిక పట్ల హర్షం,,,**
- **ఈపథకంలొ మహిళలు,బాలి కలు భద్రత,,గౌరవం,రవాణా,,**
- **కేంద్ర మహిళాశిశు సంక్షేమ శాఖ ద్వార నిధులు మంజూరి**
- **రాష్ట మహిళాశిశు సంక్రేమ శాఖల మంత్రి సీతక్క వెల్లడి**

**ఏటూరునాగారం క్రైం డిడి 9 వార్త మార్చి 16**

ఎజెన్సీప్రాంతమైన అభివృద్దిలొ వెనుకబడిన ములుగు జిల్లాకు ప్రగతిలొ నడిసెందుకు కేంద్రం చౌరవచూపింది, ఈక్రమంలొ బాగంగా రాష్టపంచాయితీ రాజ్ మహిళాశిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క శశనివారం డిల్లికి వెల్లారు కేంద్రమహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవిని కలిసినట్లు తెలిపారు రాష్టానికి సంబందించిన,,ముఖ్యంగా ములుగుజిల్లా అభివృద్దికి పలు అంశాలను మంత్రిదృష్టికి తీసుకెల్లారు ఈక్రమంలొ ములుగుజిల్లా పూర్థిగా మహిళల అభివృద్దిలొ వెనుకబడిందిన ఇప్పడిప్పుడె తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగతికి అన్నివిధాలుగా బాటలు వెస్తున్నట్లు తెలిపారు పలు అభివృద్దికి సంబందించిన అంశాలను తెలపగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి అందుకుకావలసిన నిధులను మంజురిచేస్తున్నట్లు తెలిపినట్లు చెప్పారు

**మహిళాసాదికారితసాధించడంకోసం,,!!**

మహిళలు సాధికారితను సాధించుటకు దోహదపడును ముఖ్యంగా మహిళలైన బాలింతలు,,పనులకు వెల్లెవాల్లు, గర్భణిమహిళలు అభివృద్దికి దోహదపడును,,అందుకోసం కేంద్రం ఈ పథకంలొ ఆదేశాలు తెలంగాణా ప్రభుత్వ సౌరసంబందాల సమాచార శాఖకి ఆర్డినెన్స్ జారిచేసినట్లు సీతక్క తెలిపారు,జిల్లాను మహిళల అభివృద్దిని అగ్రగామిలొ నిలబెట్టెందుకు దోహదపడును,,,అన్నిరంగాలలొ మహిళలు రానించడమె లక్షంగా ఉంటుంది..

**తక్కుజీతంతొపనిచేసెవర్కర్ల కు ఎక్కవ వేతనం,,,!!**

వివిధశాఖల్లొ పనిచేస్తున్న వర్కర్లు హెడ్ లకు నెలకు రూ 5,500 లు,,వర్కర్లకు రు 300 మాత్రమెగౌరవ జీతం చెల్లించెది ఏమాత్రం సరిపోదని సూచించారు వివిధ సంస్థల్లొ పనిచేసె క్రెబ్స్ వర్కర్లు 25 మందిపిల్లల సంరక్షణ చూడటం కష్టంగా ఉంటుందన్నారు ఈ పథకం అమలుచేస్తె వాల్లకు భాగుంటుందని తెలిపారు,



## మణుగూరు సింగరేణి ఏరియా మనుగడకై పి కె ఓ సి డిప్ సైడ్ ను సింగరేణి కే కేటాయించాలి.

- **కాంట్రాక్ట్ కార్మికుల వేతన సమస్యను కూడా అసెంబ్లీ లో చర్చించాలి.**
- **ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పినపాక ఎమ్మెల్యే పాయం కు వినతిపత్రం అందజేత..**

**మణుగూరు. మార్చి 15 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు.మణుగూరు మనుగడ, సింగరేణి పరిరక్షణకై పీకే ఓసి డిప్ సైడ్ గని సింగరేణికే కేటాయించేలా చూడాలని, సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతన పెంపు సమస్యను కూడా పరిష్కరించేలా, పర్మినెంట్ కార్మికుల దీర్ఘకారక సమస్యలు కూడా పరిష్కారం అయ్యేలా సోమవారం నుండి ప్రారంభం కానున్న తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో చర్చించాలని కోరుతూ ఆదివారం సాయంత్రం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారికి ప్రజాభవన్ లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నాసర్ పాషా మాట్లాడుతూ.. మణుగూరు మనుగడకు, సింగరేణి పరిరక్షణకు, పీకే ఓసి డిప్ సైడ్ గని ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని సింగరేణి కే కేటాయించేలా సంస్థ ఉద్యోగులు చేతనే నడిపించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అలాగే ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెంపు, సంక్షేమంపై కూడా చర్చించాలని, పర్మినెంట్ కార్మికులకు సంబంధించి మెడికల్ బోర్డు నిర్వహించాలని, కారుణ్య నియామకాలు కొనసాగించాలని, సింగరేణి ఉద్యోగుల ఆదాయపు పన్నుకు సంబంధించి పేర్క్స్ విధించే టాక్స్ ఉపసంహరించాలని, సింగరేణి ఉద్యోగుల కోసం హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ వైద్యం కొరకు ఆసుపత్రిని నిర్మించాలని, సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల నెరవేర్చాలని,సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ వైద్యం అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్,వై సంజీవరావు కాంటాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా కారల్ మార్క్స్ 143వ వర్ధంతి

- **నివాళులు అర్పించిన నాయకులు**

**బోనకల్,మార్చి15,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలో సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ 143వ వర్ధంతి సందర్భంగా పెద్దబీరవల్లి గ్రామ సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు,జిల్లా రాజకీయ విద్యా విభాగం కన్వీనర్ బండారు రమేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు,స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన స్టడీ సర్కిల్లో బండారు రమేష్ మాట్లాడుతూ.. తత్వవేత్త,ఆర్థికవేత్త,సామాజిక శాస్త్రవేత్త సమాజంలోని అసమానతలు,కార్మిక దోపిడీ, ఆర్థిక సంక్షోభాలపై శాస్త్రీయ విశ్లేషణ చేసిన మేధావి మార్క్స్ అన్నారు. సమాజంలోని అసమానతలకు కారణాలు ఏమిటి అన్నది విశ్లేషించడం సంపద ఎందుకు కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతుందో కార్మికుల శ్రమ దోపిడీకి కారణాలు,ఆర్థిక వ్యవస్థలోని వైరుధ్యాలు యుద్ధాలు,సంక్షోభాలకు ఎలా దారితీస్తాయో





ఆనాడే వివరించాడని తెలిపారు.కమ్యూనిస్టు ప్రణాళిక 1848లో ప్రచురితమైన చారిత్రక పత్రం ప్రపంచ కార్మిక ఉద్యమాలకు, ప్రపంచ రాజకీయాలలో ఒక గొప్ప మలుపు అన్నారు."ప్రపంచ కార్మికులారా ఏకం కండి" సమాజాల చరిత్ర మొత్తం వర్గపోరాటాల చరిత్రే"ఈ రెండు నినాదాలు ఈరోజుకు ప్రపంచంలో చిరస్మరణీయంగా నిలిచాయన్నారు.పారిశ్రామిక పెట్టుబడి,బ్యాంకింగ్ పెట్టుబడి కలసి "ఫైనాన్స్ కేపిటల్" ఏర్పడుతుందనీ,మార్కెట్లు,వనరుల కోసం దేశాలు పోటీ పడతాయనీ ఈ పోటీ చివరకు యుద్ధాలకు దారితీస్తుందనీ దీనినే "పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క అత్యున్నత దశ - సామ్రాజ్యవాదం"గా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కిలారు సురేష్,డివిజన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సునీత,బంధం శ్రీనివాసరావు,మండల కమిటీ సభ్యులు ,వివిధ గ్రామాల శాఖ సభ్యులు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## నారాయణపూర్‌లో నూతన గ్రామ కార్యదర్శి సంతోషిని కి ఘన సన్మానం

**బచ్చన్నపేట మార్చి15(డిడి 9వార్త )**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నారాయణపూర్ గ్రామానికి నూతనంగా నియమితులైన గ్రామ కార్యదర్శి సంతోషిని గారిని గ్రామ ఉపసర్పంచ్ పొన్నెబోయిన క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా BRS ప్యానెల్‌లో గెలిచిన వార్డు సభ్యులు రంగు బాలకృష్ణ, మాసపేట హరినాథ్ రెడ్డి, మాసపేట కానుకమ్మ, బొట్టు మంజూల, వల్లెపు ఎల్లమ్మ కలిసి శాలువా కప్పి పూలమాలలతో ఆమెను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారులు పరస్పర సహకారంతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అందేలా కృషి చేయాలని గ్రామ కార్యదర్శిని కోరారు. నూతన బాధ్యతలు చేపట్టిన గ్రామ కార్యదర్శి సంతోషిని గారు గ్రామ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయడానికి ప్రజల సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు.



## చెన్నకేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహణ రాపోలు వంశస్థులు, కుటుంబ సభ్యులు.

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 16:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలో గ్రామ దేవత అయినటువంటి చెన్న కేశవస్వామి కళ్యాణ మహోత్సవం వేద బ్రాహ్మణుల తో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు సత్యనారాయణ, శశిధర్ శర్మ మాట్లాడుతూ ప్రతి ఏటా కొలిసే అటువంటి గ్రామ దేవత శ్రీ చెన్నకేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం పురస్కరించుకొని చెన్నకేశ్వర స్వామి ఆలయంలో రాపోలు వంశస్థుల సహాయ సహకారాలతో చెన్నకేశవ స్వామిని పల్లకిలో ఊరేగించి మూడు రోజులు ఈ పండుగను నిర్వహించుకోవడం జరిగిందని భక్తులు చెన్నకేశవ స్వామిని వరాలు అడగడంతో అనేక వరాలు ఇచ్చే గ్రామ దేవత శ్రీ చెన్నకేశవ స్వామి అని గ్రామ ప్రజలకు నమ్మకంతో దీనికి గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణం లో పాల్గొనడం జరిగిందని కొలిచే భక్తులకు కోరికలను ఇచ్చే అటువంటి గ్రామ దేవత చెన్నకేశ్వర స్వామి అని భక్తులు భక్తిశ్రద్ధలతో మూడు రోజులు ఒక గొప్ప పండుగలాగా జరుపుకోవడం జరుగుతుందని ఈ మహోత్సవం జరగడానికి ముఖ్యులు అయినటువంటి రాపోలు వంశస్థులు రాపోలు వంశస్తులకు ఆ చెన్నకేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ చెన్నకేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని వేద బ్రాహ్మణులు సత్యనారాయణ శర్మ శశిధర్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు గుడి అరుణ్ శర్మ, సత్యనారాయణ శర్మ, శశిధర్ శర్మ ,పనిదర్ శర్మ, జగదీష్ శర్మ, సుమంత్ శర్మ, వినోద్ శర్మ, భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

**జనగామ, మార్చి 15 (డిడి 9 వార్త)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్ నర్సింగ రామకృష్ణ సన్మానించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతను కాపాడుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడంలో పారిశుద్ధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రతిరోజూ గ్రామ వీధులను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్య రక్షణలో వారు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, ఇంచార్జ్ ఎంపీడీఓ సీతారాం నాయుడు, ఎంపీవో మధుసూదన్, కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు గొరిగే సందీప్, నల్ల అజయ్, వంగ సతీష్, కారోబార్ చెరుకు అజయ్, గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మోటే వీరస్వామి, మండల ఎస్సీ సెల్ నాయకుడు నర్సింగ రమేష్, కొయ్యడ రామలింగం, జిగురు ఉపేందర్, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు



# మరణంలోనూ 'కిరణం'.. ఆరుగురికి ప్రాణదానం

- బ్రెయిన్ డెడ్ అయినా అవయవదాతగా అమరత్వం
- పుట్టెడు శోకంలోనూ ధైర్య నిర్ణయం తీసుకున్న కుటుంబం
- ఎలక్ట్రీషియన్ కిరణ్ ఉదారతకు వైద్యులు, గ్రామస్తుల ప్రశంసలు

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 15 (జిల్లా బ్యూరో):**



ఆ ఇల్లు చీకటిమయమైంది.. ఆ ఊరు కన్నీటి సముద్రమైంది. అయితే ఆ యువకుడి గుండె మాత్రం ఎక్కడో ఒకచోట ఇంకా కొట్టుకుంటూనే ఉంటుంది. అతని కళ్లు మరికొందరికి వెలుగునిస్తాయి. తాను మరణించినా మరో ఆరుగురికి నవజీవం అందిస్తూ 'అవయవ దానం ద్వారా అమరత్వం'ను చాటిచెప్పాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన సంగు కిరణ్ కుమార్ (39). బ్రెయిన్ డెడ్ అయిన తరువాత కూడా అతని అవయవాలు మరికొందరిలో జీవం నింపబోతుండటంతో ఈ ఘటన జిల్లాలో చర్చనీయాంశమైంది.

కుటుంబానికి కొండంత అండ

అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ నిరుపేద కుటుంబానికి ఆధారస్తంభం. వృత్తిరీత్యా ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ రోజువారీ కూలితో కుటుంబాన్ని పోషించేవాడు. తండ్రికి గుండెపోటు వచ్చినప్పుడు తనే ముందుండి చికిత్స చేయించాడు. ఇద్దరు అక్కల పెళ్లిళ్లు జరిపించి బాధ్యతాయుతమైన తమ్ముడిగా నిలిచాడు. కూలి పనులకు వెళ్లే తల్లికి కొడుకుగా మాత్రమే కాకుండా ఒక అండగా నిలుస్తూ కుటుంబాన్ని ఆదరించాడు.

హఠాత్తుగా కుప్పకూలి

చురుకుగా పనిచేసే కిరణ్‌కు ఇటీవల హఠాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఖమ్మంలోని



అతని అవయవాల ద్వారా మరికొందరిలో జీవించాలని ఆకాంక్షించారు.

**ఆరుగురికి నవజీవం**

హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆసుపత్రి వైద్య



ట్లాడుతూ, "మా బిడ్డ మా కళ్లముందు లేకపోవచ్చు.. కానీ అతని గుండె ఎక్కడో ఒకచోట కొట్టుకుంటూనే ఉంటుంది. ఆ ఆలోచనే మాకు ఓరడింపునిస్తోంది" అని భావోద్వేగంగా తెలిపారు.

# ఓబీ కంపెనీల ఇష్టారాజ్యం...

- ఫిట్నెస్ లేని వాహనాలతో పరుగులు
- ప్రమాదాలకు తెరతీస్తున్న పాత వాహనాలు
- డ్రైవర్ల ప్రాణాలపై నిర్లక్ష్యం
- అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు
- రేణుక అక్షర మహిళా మండలి హెచ్చరిక


**మణుగూరు, మార్చి 15, డిడి9 వార్త**




సింగరేణి ప్రాంతమైన మణుగూరులో ఓబీ కంపెనీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. ఫిట్నెస్ లేని వాహనాలతోనే కంపెనీలు నడిపిస్తూ డ్రైవర్ల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుతున్నారని ఆమె విమర్శించారు. మణుగూరులోని దుర్గ, గౌరవ్ ఓబీ కంపెనీలలో పనిచేస్తున్న అనేక వాహనాలకు ఫిట్నెస్ లేదని పేర్కొన్నారు. కాలం చెల్లిన, ప్రమాదకర స్థితిలో ఉన్న వాహనాలతోనే కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా మణుగూరు పరిసర ప్రాంతాల్లోని ఇసుక ర్యాంపుల నుంచి అధిక లోడింగ్‌తో వెళ్లే లారీల కారణంగా ప్రధాన రహదారులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు గుంతలమయంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఓబీ కంపెనీలు, ఇసుక కాంట్రాక్టర్ల నుంచి నెలవారీ మామూళ్ల ప్రభావంతో రవాణా శాఖ అధికారులు వాహనాల కాగితాలు మాత్రమే తనిఖీ చేసి వాహనాల పరిస్థితిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. సింగరేణి సేఫ్టీ అధికారులు, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ నిజంగా తనిఖీలు నిర్వహిస్తున్నారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అన్ని వాహనాల ఫిట్నెస్‌ను పరిశీలించాలని, లేదంటే రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో ఓబీ కంపెనీల ఎదుట ఆందోళన చేపడతామని సరోజ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, కన్నాపురం వసంత, దేరంగుల సుజాత, బోయిన రేణుక, కన్నాపురం శైలజ, డాకూరి సౌజన్య, లెక్కింశెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు.

# నల్లబంగారు క్షేత్రంలో నూతన శకం!!

- సింగరేణి కొలువుల్లో 'స్థానిక' విప్లవం
- సింగరేణి వారసులకే సింహభాగం
- త్యాగధనులకు అగ్రతాంబూలం
- అర్హతలే కొలమానం.. పరుగు పందెమే ప్రామాణం
- 1.6 కిలోమీటర్ల అగ్నిపరీక్షలో నెగ్గితేనే
- ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్లదే బాధ్యత
- కొత్త సర్క్యులర్ అమలులో నిఘా నేత్రం




**పెద్దపల్లి బ్యూరో, మార్చి 15 (డిడి9 వార్త):**

నల్లబంగారు క్షేత్రంలో ఏళ్ల తరబడి శ్రమిస్తున్న కార్మికుల చెమట చుక్కలకు, భూమిని నమ్ముకున్న నిర్వాసితుల త్యాగాలకు ఎట్టకేలకు సింగరేణి యాజమాన్యం సరైన గుర్తింపునిచ్చింది. అవుట్‌సోర్సింగ్ సెక్యూరిటీ నియామకాల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ, "స్థానికులకే స్వైరవిహారం వారసులకే ప్రాధాన్యత" అనే నినాదంతో సరికొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. నియామక ప్రక్రియలో ఇప్పటివరకు ఉన్న 'అదృశ్య హస్తాల'కు చెక్ పెడుతూ, పారదర్శకతకు పట్టాభిషేకం చేసింది.

**త్యాగధనులకు అగ్రతాంబూలం**

సింగరేణి ప్రాజెక్టుల కోసం సర్వస్వాన్ని ధారపోసిన ప్రాజెక్ట్ ప్రభావిత (పిఎఎఫ్), నిర్వాసిత కుటుంబాల (పిడిఎఫ్) కళ్లలో ఆనందం నింపేలా 50 శాతం రిజర్వేషన్లను కేటాయించింది. మిగిలిన సగం వాటాను సింగరేణి పూర్వ, ప్రస్తుత కార్మిక బిడ్డలకు, స్థానిక నిరుద్యోగ యువకులకు అంకితం చేస్తూ యాజమాన్యం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఒకవేళ ఏ వర్గంలోనైనా అభ్యర్థులు లభ్యం కాకపోతే, ఆ ఖాళీలను ఇతర అర్హులైన వారితో భర్తీ చేసే వెసులుబాటు కల్పించడం విశేషం.


**అర్హతలే కొలమానం.. పరుగు పందెమే ప్రామాణం**

పైరవీలకు తావులేకుండా, అభ్యర్థుల సత్తువనే ప్రాతిపదికగా తీసుకున్నారు.

**వయస్సు:**

21 నుండి 45 ఏళ్ల యువతకు అవకాశం.

విద్య: గార్డులకు 8వ తరగతి, సూపర్‌వైజర్లకు ఇంటర్మీడియట్ /టెన్త్ తో పాటు అనుభవం.




శారీరక ధారుడ్యం: 160 సెంటీమీటర్ల ఎత్తు, గట్టి గుండె (80 సెం.మీ ఛాతి) ఉండాల్సిందే.

ఎంపిక ప్రక్రియలో కనీవినీ ఎరుగని విధంగా 1.6 కిలోమీటర్ల పరుగు పందెన్ని ప్రవేశపెట్టారు. ఈ పరుగు కేవలం మైదానంలోనే కాదు, అక్రమార్కుల గుండెల్లోనూ రైళ్లు పరుగెత్తిస్తోంది. ఎక్కడా చిన్నపాటి అవకతవకలకు వీలులేకుండా మొత్తం ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేసి, నివేదికను నేరుగా జనరల్ మేనేజర్‌కు సమర్పించాలని ఆదేశించడం నియామక వ్యవస్థలో వస్తున్న నైతిక మార్పుకు నిదర్శనం.

**ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్లదే బాధ్యత**

ఈ నూతన సర్క్యులర్ కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, గని గనిలో అమలు చేసే గురుతర బాధ్యత ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ల (ఏఎస్ఓ) భుజస్కంధాలపై ఉంది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కింద కూడా సిబ్బందిని వినియోగించుకునే వెసులుబాటు ఉండటంతో, సింగరేణి పరిసర ప్రాంతాల్లో భద్రతా వలయం మరింత పటిష్టం కానుంది.

**కొత్త నిబంధనలు ఒక వరం**

సింగరేణి గర్భం నుండి పుట్టిన బిడ్డలకు, ఆ నేలను నమ్ముకున్న యువతకు ఈ కొత్త నిబంధనలు ఒక వరం. అంధకారంలో ఉన్న నిరుద్యోగుల జీవితాల్లో ఈ 'సెక్యూరిటీ' కొలువులు కొత్త వెలుగులు నింపనున్నాయి.

# కాంగ్రెస్‌లో కలకలం...

- రాజగోపాల్ రెడ్డి రహస్య విందు సమావేశం
- 15 మంది ఎమ్మెల్యేలకు ఆహ్వానం పంపినట్టు సమాచారం
- నాలుగు జిల్లాలకు చెందిన 9 మంది ఎమ్మెల్యేల హాజరు
- కేబినెట్ విస్తరణపై అసంతృప్తి నేపథ్యం?
- సీఎం రేవంత్ రెడ్డిపై అసంతృప్తి చర్చ
- తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠ

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 15, డిడి9 వార్త**

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారేలా కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా జరుగుతున్న పరిణామాలు ఆసక్తి రేపుతున్నాయి. కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిర్వహించినట్లు చెబుతున్న రహస్య డిన్నర్ మీటింగ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. సమాచారం ప్రకారం ఈ సమావేశానికి సుమారు 15 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఆహ్వానం పంపినట్టు తెలుస్తోంది. అయితే గురువారం సాయంత్రం జరిగిన ఈ డిన్నర్ సమావేశానికి మహబూబ్‌నగర్, వరంగల్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు చెందిన తొమ్మిది మంది ఎమ్మెల్యేలు రహస్యంగా హాజరైనట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇటీవల జరుగనున్న కేబినెట్ విస్తరణలో మంత్రి పదవి దక్కకుండా అడ్డుకుంటున్నారని భావిస్తూ కొంత కాలంగా రాజగోపాల్ రెడ్డి అసంతృప్తితో ఉన్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై కూడా ఆయన అసహనం వ్యక్తం చేస్తున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో జరిగిన రహస్య డిన్నర్ మీటింగ్ కాంగ్రెస్ పార్టీలో కొత్త చర్చకు దారితీసింది. పార్టీ అంతర్గత పరిస్థితులపై అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్యేలను ఒకచోట చేర్చే ప్రయత్నమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరనున్నారన్న వార్తలతో రాజకీయ వర్గాలు చర్చల్లో మునిగిపోయిన సమయంలో ఈ సమావేశం మరోసారి రాజకీయ సమీకరణాలపై దృష్టిని సారించింది. రాజగోపాల్



రెడ్డి కూడా బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో వినిపించడం ఆసక్తికరంగా మారింది. అయితే ఈ విషయంపై ఆయన నుంచి అధికారికంగా ఎలాంటి స్పందన రాలేదు. ఈ సమావేశం కొత్త రాజకీయ సమీకరణాలకు సంకేతమా? లేక తెలంగాణ రాజకీయాల్లో పెద్ద కుదుపుకు నాందా? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఈ పరిణామాలు ఎలా మలుపు తిరుగుతాయన్నది ఆసక్తికరంగా మారింది.

## చలివేంద్రాలు ప్రారంభించిన వి.హెచ్.ఆర్ ఫౌండేషన్.

- నియోజకవర్గ పరిధిలో మూడు చోట్ల చలివేంద్రాలు ప్రారంభించిన వ్యాల్ల హరీష్ రెడ్డి.

**డిడి9వార్త / రామగుండం మర్చి 16:**

గోదావరి ప్రధాన చౌరస్తాలో వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ ద్వారా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు వాహనదారులకు దాహార్తి తీర్చేందుకు చల్లటి త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో నియోజకవర్గ పరిధిలో ఆదివారం బి పవర్ హౌస్, గోదావరిఖని ప్రధాన చౌరస్తా అలాగే ఎనిమిదవ కాలనీలో చలివేంద్రాలు ప్రారంభించామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి తెలిపారు. బాటసారుల, వాహనదారులు వృద్ధులు చల్లని త్రాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని హరీష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడమల్ల శ్రీహరి, రోడ్డ సంపత్, ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు కన్నూరి ధర్మేందర్, పల్లె బాపు, కాసిపేట సదానందం, వడ్లూరి శ్రీను, మార్పల్లి శ్రీను, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోయిల రవి, అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి మార్చి 15(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గంలో రాయపర్తి మండలం ఎర్రకుట తండ గ్రామ 4వ వార్డు మెంబర్ గుగులోతు సర్వన్ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. వధూవరులు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ వారి కుటుంబ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమాల్లో రాయపర్తి మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్ గ్రామ సీనియర్ నాయకుడు మాన్సింగ్ స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు మరియు అభిమానులు పాల్గొన్నారు





# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ, మార్చి 15 (డిడి 9 వార్త )

జనగామ నియోజకవర్గం లోని చేరియల్ మండలంలో నిర్వహించిన పలు వివాహాది శుభకార్యాలకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నవ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ఎంపీ నామా జన్మదిన వేడుకలు ...



అశ్వరావుపేట:మార్చి 15(డిడి 9 వార్త)

అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట పట్టణంలో, స్థానిక బస్ స్టాండ్ సెంటర్ నందు అశ్వారావుపేట టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్యవరపు.సంపూర్ణ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ నామా నాగేశ్వర రావు గారి జన్మదిన వేడుకల ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక.ప్రసాద్,మండల నాయకులు యూఎస్. ప్రకాశ్ రావు,జజ్జూరపు. శ్రీరామమూర్తి, మోటూరి.మోహన్,ఆరేపల్లి. గోవింద్,అఖిల్,వెంకన్నబాబు,ఆసిఫ్,ఆరేపల్లి.రాంబాబు ,పాలవలస.జీవనరావు,ప్రసాద్,బుజ్జిబాబు,కలపాల.రాజు,నారాయణ,గంగాధర్,మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# నారాయణపురం ప్రజా పాలనలో ప్రగతి బాట సర్పంచ్ మడకం కుమారి ఆంధ్రయ్య...

- **గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలే నారాయణపురం గ్రామ వికాసానికి కొండంత అండ...**
- **గ్రామ వికాసానికి పునాది వేస్తున్న పంచాయితీ సిబ్బందికి పాలకవర్గం సన్మాన మహోత్సవం...**
- **శ్రమ మీది గౌరవం అందరిది కష్టానికి దక్కిన ఫలితం .. వైస్ ప్రెసిడెంట్ ఆకుల శీను...**

అశ్వరావుపేట:మార్చి15 (డిడి 9 వార్త)




గ్రామ పరిశుభ్రతే ధ్యేయంగా, ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులే నిజమైన 'ప్రగతి రథసారథులు' అని నారాయణపురం సర్పంచ్ మడకం కుమారి ఆంధ్రయ, కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా, నారాయణపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం కార్మిక సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ సౌందర్యానికి, పారిశుధ్య నిర్వహణకు నిరంతరం శ్రమిస్తున్న సిబ్బంది సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల లక్ష్యాలను చేరుకోవడంలో వీరి పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. అనంతరం నారాయణపురం ఉపసర్పంచ్ ఆకుల శ్రీను, యడ్లపల్లి రమేష్, మడకం వీర్రాజు (ఆంధ్రయ్య) గ్రామ సీనియర్ నాయకులు పసుపులేటి కొండయ్య,పడాల. కృష్ణ, చందా పెద్ద రామారావు, యువ నాయకులు కూరెళ్ల అశోక్, మరియు పంచాయతీ వార్డ్ మెంబర్స్ తో కలిసి సిబ్బందిని శాలువాలతో సత్కరించి, పూలమాలలతో గౌరవించారు. మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందికి ఆరోగ్యం విషయంలో హెల్త్ పరీక్షలు చేసినారు ( కోసం మెరుపు ఏంటంటే పీహెచ్ఈ డాక్టరు మరియు ఏఎన్ఎం లు అందుబాటులో లేక ఆశా వర్కర్లతో పరీక్షలు చేయటం విడ్డూరంగా ఉంది ) ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మరియు గ్రామ నాయకులు పాల్గొని సిబ్బందిని ఉత్సాహపరిచారు. తమ కష్టాన్ని గుర్తించి గౌరవించినందుకు పంచాయతీ సిబ్బంది, సిఐటియు జిల్లా నాయకులు యాదగిరి వెంకటప్పయ్య సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రాజకీయాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం గ్రామస్తుల్లో మరియు క్షేత్రస్థాయి సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.




# నూతన సీసీ రోడ్డు ప్రారంభించిన సర్పంచ్ ..

- **వెంగళరావుపేట గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి హాజరైన మండల నాయకత్వం ...**

మార్చ్ 15 డిడి9 వార్త వెంకటాపురం.

వెంకటాపురం మండలం కేంద్రం లోని ఉప్పేడు వీరాపురం గ్రామపంచాయతీ పరిధిలోని వెంగళరావుపేట గ్రామంలో ఆదివారం నూతన సీసీ రోడ్డును ఘనంగా ప్రారంభించారు. గ్రామ పంచాయితీ సర్పంచ్ జెజ్జరి. మానస రామకృష్ణ, ఉప సర్పంచ్ గుండెల ప్రశాంత్, వార్డు సభ్యురాలు వేల్పుల తిరుపతమ్మ కొబ్బరికాయలు కొట్టి సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ నూతన సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిడం మోహన్ రావు , కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాలసాని వేణు, కిరణ్ , నాగేశ్వరరావు, రామక్రిష్ణ , సాగర్, కృష్ణ, మల్లేష్, వినోద్, వేల్పుల నవీన్ తదితరులు హాజరయ్యారు. గ్రామ పెద్దలు, గ్రామస్తుల సమక్షం లో రోడ్డును ప్రారంభించడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ఈ సీసీ రోడ్డును నిర్మించినట్లు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని సర్పంచ్ జజ్జరి మానస తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

